# స్త్రీ... ఒక దైవ రూపం

స్త్రీ అంటే ఒక అక్షరం మాత్రమే కాదు ఒక దైవం అని గమనించు...
తలవంచిందంటే సహనానికి చిహ్నం...
తను ఆగ్రహిస్తే వదలని గ్రహణం
ఆమె ప్రేమ పొందడం ఒక వరం...
తలలోని పూలు తన అందానికి చిహ్నం...
నుదుటిన బొట్టు తన ఐదవతనానికి చిహ్నం
ఇంట్లో ఇల్లాలిగా తన కర్తవ్యాలను నిర్వహిస్తూ...
పిల్లలకు ఉపాద్యాయినిగా చదివిస్తూ...
ఎంతో శ్రమిస్తుంది స్త్రీ
అటువంటి స్త్రీని ఎల్లప్పుడూ ఎంతో గౌరవంగా... లాలనగా
చూసినా... మనసు లాలిత్యం ఒసుగు...
స్త్రీ అంటే ఏకక్షరం అని అనుకుంటారు అందరూ...
సకారతకార... రకార రూపం స్త్రీ...
పలక మీద బలపంలా ఇంటి కోసం అరిగిపోయేదే స్త్రీ..
అగ్ని చేతిలో కొవ్వొత్తి కరుగుతూ
కుటుంబసభ్యుల జీవితాల్లో కాంతిని నింపేదే స్త్రీ..
సహనంలో భూదేవి లాగా.. ఉండేదే స్త్రీ.



తలలో పువ్వులు... నుదుటిన బొట్టు...
మెడలో తాళి... కాళ్ళకు మెట్టెలు, పట్టీలు...
కళ్ళకు కాటుక... చేతికి గాజులు...
ఇవన్నీ తన సింగారానికి చిహ్నాలు కావు..
తన సంస్కృతి సాంప్రదాయాలకు సంకేతాలు.

చైతన్య కాంతి దీప్తి..మహిళా
ఒడిని బండిని చేసుకుని
ఉపాధ్యాయినిగా చదువు నేర్పిది మహిళ.
అందుకేనేమో అమ్మ ఒడిని చదువుల బడి అంటారు.

మహిళ కష్టాన్ని గుర్తిస్తే ఈ లోకం అంతా స్వర్గమే..
అందుకే స్త్రీ ఒక దైవ రూపం..

పి.ప్రశాంత్